# <u>చిన్న చిన్న పిల్లలం</u>

పల్లవి : చిన్న చిన్న పిల్లలం మల్లె పూల మొగ్గలం ..2..
మల్లె పూల మొగ్గలం రంగు రంగుల ముగ్గులం ..2..
ప్రకృతి అందాలు చూద్దామా భలే భలే
పరవశించి గంతులేద్దామా హుర్రే హుర్రే
..చిన్న చిన్న..

చరణం: స్వాతి వాన చినుకుల్లో మనము ఒక చినుకౌదాం
సీతాకోక చిలుకల్లో - మనము ఒక చిలుకౌదాం
- మనము ఒక చిలుకౌదాం
సిరి వెన్నెల చంద్రులౌదామా భలే భలే
వెన్నల్లో సంద్రమౌదామా హుర్రే హుర్రే
..చిన్న చిన్న..

చరణం: జామ చెట్ల తోట లోన రామ చిలుక మనమౌదాం
జాజి పూల చెట్టు క్రింద - బావి గిలక మనమౌదాం
- బావి గిలక మనమౌదాం
నిమ్మ పూల వాసనౌదామా భలే భలే
నింగి లోన మేఘమౌదామా హుర్రే హుర్రే
..చిన్న చిన్న..

చరణం: కృష్ణా నది చుట్టు ముట్టు దట్టమైన అడవౌదాం
గోదావరి నది ఒడిలో - పారుతునగన పడవౌదాం
- పారుతునగన పడవౌదాం
మన ఊరి చెరువౌదామా భలే భలే
చెరువు లోని చేపవుదామా హుర్రే హుర్రే
..చిన్న చిన్న..

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com